ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 06.01.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అమృత్ భారత్ పథకంలో భాగంగా 413 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునీకరించబడిన మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లాలో చర్లపల్లి రైల్వే టర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోది వర్చువల్ విధానంలో ఈ ఉదయం ప్రారంభించారు.

2. తెలంగాణలో 2 వేల కోట్ల రూపాయల వ్యయంతో ROB , RUB లను నిర్మించడం జరుగుతుందని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తెలిపారు.

3. ఫార్ములా ఇ-రేస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఈ రోజు బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి హాజరయ్యారు.

4. దేశంలో శ్వాసకోశ వైరస్ (HMPV) వ్యాప్తిని నివారించే విధంగా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) కోరింది.

పిఎమ్

ఆధునీకరించినబడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు ఉదయం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 413 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ పథకంలో భాగంగా ఆధునీక, మౌలిక సదుపాయాలతో చర్లపల్లి టెర్మినల్ ను నిర్మించారు. దాదాపు 50 రైళ్లు నడిచేలా 19 ట్రాకులు ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, టుక్కింగ్ కౌంటర్లు, వెయింటింగ్ హాల్స్, ఆధునిక విమానాశ్రయాల స్థాయిలో తీర్చిదిద్దారు.

శంకర్

రంగారెడ్డి - కేంద్ర మంత్రి సోమన్న

తెలంగాణలో 2 వేల కోట్ల రూపాయల వ్యంతో ROB , RUB లను నిర్మించడం జరుగుతుందని రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తెలిపారు. చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. చర్ల పల్లి రైల్వే టెర్మినల్ దేశంలోనే అద్భుత ఆదర్శ టెర్మినల్ కానుందని అన్నారు. ఈ టెర్మినల్ నుంచి వివిధ ప్రాంతాలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

(పిటిసీ)

రంగారెడ్డి – కిషన్ రెడ్డి

చర్లపల్లి రైల్వే టెర్మినల్ తెలంగాణ రాష్ట్రానికి వరం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజా రవాణా, వస్తు రావాణాకు ఈ టెర్మినల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కోసం 720 కోట్లు, నాంపల్లి రైల్వే స్టేషన్ కోసం 350 కోట్లు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు. .అమృత్ భారత్ కింద రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

(పిటిసీ)

రంగారెడ్డి – బండి సంజయ్

ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం, సహకారంతో వివిధ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారం అందించు కోవాలని సూచించారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను వివిధ ప్రాజెక్టుల కోసం తెలంగాణకు అందించిందన్నారు.

(పిటిసీ)

కేటీఆర్ - ఏసీబీ

ఫార్ములా ఇ-రేస్ కేసులో నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ-1గా ఉన్న బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఈ రోజు బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి హాజరయ్యారు. కేసులో తన న్యాయవాదుల సమక్షంలో ఏసీబి కోర్టు విచారణ జరగాలని మాజీ మంత్రి తరాక రామారావు కోరారు. అందుకు అధికారులు అనుమతించక పోవడంతో విచారణకు ప్రక్రియకు ఆయన సహకరించకుండానే వెనుదిరిగారు. రాజ్యాంగం, చట్టాల పట్ల గౌరవం ఉన్నందుననే, ఈ కేసుకు సంబంధించిన తీర్పును కోర్టు రిజర్వు చేసినప్పటికీ ఏసీబీ విచారణకు హజరు కావాలని భావించానని అన్నారు. ఏసీబీ అడిగిన ప్రశ్నలకు కావలసిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా అందచేస్తానని తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు.

(డెస్క్)

Hydra Grievance

హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో ఈ రోజు నుంచి ఫిర్యాదుల స్వీకరణ ను ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగానాథ్ స్వయంగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుంచి

ఫిర్యాదులు తీసుకుంటున్నామని రంగనాథ్ తెలియపారు. ఫిర్యాదు దారులు పూర్తి ఆధారాలతో రావాలని కోరారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించామని తెలిపారు.

(డెస్క్)

సిద్ధిపేట – పొన్నం ప్రభాకర్

రైతు రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఈ రోజు సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు జరుపుతున్నామన్నారు. రైతు రుణమాఫీ కాని రైతులు ఎవరైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తెచ్చిన వెంటనే రుణమాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కలంలోనే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు జరిపామన్నారు.

(పిటీసీ)

Sangareddy – Health minister

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ఔషధాల సరఫరా కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఔషదాల పరఫరా పై ఏర్పాటు చేసిన సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో మెరుగైన ఔషదాలు అందించే విధంగా అధికారులు ప్రణాళికా బద్ధమైన కార్యాచరణ అమలు జరపాలన్నారు. ఔషదాల కోరతకు తావివ్వరాదని అధికారులను కోరారు. ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం, అవసరమైన ఔషదాలు ఉచితంగా అందచేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు పేదల పట్ల సానుకూల ధృక్పథంతో వ్యహరించవలసి ఉందన్నారు.

(పిటిసీ)

ICMR 0 HMPV

కర్ణాటకలో హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్ (HMPV) కేసులను కనుగొన్నట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) తెలియచేసింది. దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధులను

పర్యవేక్షించడానికి ICMR కొనసాగిస్తున్న ప్రయత్నాలలో భాగంగా కర్ణాటకలో బహుళ శ్వాసకోశ వైరల్ వ్యాధికారక క్రిములపై సాధారణ నిఘా ద్వారా రెండు కేసులను గుర్తించడం జరిగిందని పేర్కొంది. భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా HMPV ఇప్పటికే వ్యాప్తిలో ఉందని పేర్కొంది. శ్వాసకోశ వైరస్ వ్యాప్తిని నివారించే విధంగా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అందుబాటులో ఉన్న అన్ని నిఘా మార్గాల ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తోందని తెలిపింది. పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు భారతదేశం సర్వసన్నద్ధంగా ఉందని పేర్కొంది.

(పిఐబి)

సంగారెడ్డి – ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ వ్యయంతో ఇల్లు నిర్మించుకునే విధంగా ఒక మోడల్ ఇంటి నిర్మాణాన్ని పటాన్ చెరు మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ నిర్మిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో ప్రతి పేదవాడికి ఇంటి నిర్మించుకునే అవకాశం దక్కుతుందన్నారు.

(పిటీసీ)

నల్లగొండ కోమటిరెడ్డి

హైదారాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా చిట్యాల మండలం, వట్టిమర్తి పంజాబీ ధాబా వద్ద నిన్న సాయంత్రం సరకు రవాణా వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ట్రక్ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందచేయడం

జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

(పిటీసీ)

కేటీఆర్ ట్వీట్

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది కాలంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండానే  లక్షన్నర కోట్ల రూపాయల మేరకు అప్పులు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ట్వీట్ చేశారు. ఈ డబ్బంతా ఏమైందని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు,  రుణ మాఫీ, రైతు భరోసా, వృద్ధులకు నాలుగు వేల రూపాయల పింఛను, మహిళలకు 2500ల రూపాయల నగదు చెల్లింపు, తులం బంగారం హామీలు అమలు కావడం లేదన్నారు. అయినా అప్పు ఎందుకయిందో రాష్ట్ర ప్రజలకు తెలపాలని కోరారు.

(ట్వీట్ )